03-02-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - తండ్రి మమ్మల్ని తిరిగి తీసుకువెళ్ళేందుకు వచ్చారు అని సదా ఇదే ఆత్మిక నషాలో ఉండండి, ఇప్పుడు అందరూ తిరిగి వెళ్ళాలి"

ప్రశ్న:- పిల్లలైన మీరు ఈ సమయంలో అన్నింటికన్నా అతి గొప్ప పుణ్యము ఏమి చేస్తారు?

జవాబు:- తమదంతా శివబాబా ఎదురుగా సమర్పణ చేయడము - ఇది చాలా గొప్ప పుణ్యము. సమర్పణ చేసి పూర్తిగా శ్రీమతంపై నడుచుకోవడంతో చాలా ఉన్నతమైన పదవి లభిస్తుంది.

ప్రశ్న:- ఏ ఒక్క కొత్త విషయము మనుష్యుల బుద్ధిలో అతి కష్టం మీద కూర్చుంటుంది?

జవాబు:- నిరాకారుడైన శివబాబా, బ్రహ్మా తనువులో ప్రవేశించారు, వారే అందరికన్నా అతి గొప్ప ఆసామి, వారిదే ఉన్నతోన్నతమైన పాత్ర, ఈ కొత్త విషయము మనుష్యుల బుద్ధిలో అతి కష్టం మీద కూర్చుంటుంది.

గీతము:- ఈ రోజు ఉదయాన్నే ఎవరు వచ్చారు... (యహ్ కౌన్ ఆజ్ ఆయా సవేరే...)

ఓంశాంతి. శివబాబా కూర్చొని తమ పిల్లలకు అర్థం చేయిస్తారు - శివబాబా నిరాకారుడు మరియు ఆత్మలమైన మేము కూడా నిరాకారి అని పిల్లలైతే అర్థం చేసుకున్నారు. వారికే కూర్చుని అర్థం చేయిస్తారు. ఈ యుక్తి కేవలం ఒక్క తండ్రి వద్దనే ఉంది. తండ్రి కూర్చొని అర్థం చేయిస్తారు, భగవంతుడు ఎవరితో మాట్లాడుతారు? తమ పిల్లలతో, ఆత్మలతో మాట్లాడుతారు. పిల్లలకు కూడా తెలుసు మరియు తండ్రికి కూడా తెలుసు. ఆత్మ శరీరం లేకుండానైతే ఏమీ వినలేదు. శరీరం ద్వారానే వింటుంది. పరమపిత పరమాత్మ కూర్చుని అర్థం చేయించే సత్సంగము ఇదొక్కటే. ఇకపోతే, ఆత్మలందరూ ఎవరైతే ఉన్నారో, వారందరినీ ఇప్పుడు తమతో పాటు తీసుకువెళ్ళాలి ఎందుకంటే డ్రామా చక్రం ఇప్పుడు పూర్తయింది. ఇదంతా కేవలం భారతవాసులకు సంబంధించిన విషయము మాత్రమే. బాబా భారత్ లో వస్తారు మరియు భారతవాసులకే చెప్తారు - పిల్లలూ, మీరు అందరికన్నా ఎక్కువ పాత్రను అభినయించారు. మీరే సత్యయుగంలో దేవీ-దేవతలుగా ఉండేవారు. ఇప్పుడు శూద్రులుగా అయ్యారు. ఇప్పుడు మళ్ళీ మిమ్మల్ని చదివించి దేవీ-దేవతలుగా తయారుచేస్తారు, ఇతరులను ఎలా చదివిస్తారు. గీత కూడా భారత్ కు చెందినదే. ప్రతి ఒక్కరికి వారి-వారి పుస్తకాలున్నాయి. ఇతర ధర్మపితలు ఎవరైతే వచ్చారో, వారంతా మనుష్యులు. వారికి తమ-తమ శరీరాలున్నాయి. వీరు ఆత్మలందరికీ నిరాకార తండ్రి, వీరు నాలెడ్జ్ ఫుల్. డ్రామా యొక్క ఆదిమధ్యాంతాల గురించి తెలుసు. తండ్రి కూడా పిల్లలైన మిమ్మల్నే చదివించాలి ఎందుకంటే మీరే మళ్ళీ చక్రవర్తీ రాజులుగా తయారవ్వనున్నారు. అందరూ అయితే మనుష్యుల నుండి దేవతలుగా అవ్వరు. ఎవరైతే మొట్టమొదట దేవీ-దేవతా ధర్మం వారిగా ఉంటారో, వారిదే మళ్ళీ అంటు కట్టడం జరుగుతుంది. ఎప్పుడైతే దేవీ-దేవతా ధర్మం యొక్క పూర్తి స్థాపన జరుగుతుందో, అప్పుడు మిగిలిన మతాలు, మార్గాలు అన్నీ వినాశనం చెందుతాయి. ఆత్మలందరినీ తండ్రి తిరిగి తీసుకువెళ్తారు. తండ్రి రావడమే పతిత ప్రపంచంలోకి వస్తారు, అందరినీ తిరిగి తీసుకువెళ్ళడానికి వస్తారు. పిల్లలకు తెలుసు, ఏ సహజ రాజయోగాన్ని అయితే మేము కల్పక్రితం కూడా నేర్చుకున్నామో, అది ఇప్పుడు నేర్చుకుంటున్నాము.

వినాశనం సమీపంగా వచ్చినప్పుడు అందరి కనులు తెరుచుకుంటాయి. ఇప్పుడైతే కేవలం మీరు మాత్రమే నిశ్చయం చేసుకుంటారు, పరమపిత పరమాత్మ ప్రవేశం ఈ తనువులో జరుగుతుంది అని. గైడ్ (మార్గదర్శకుడు) మరియు లిబరేటర్ (ముక్తిదాత) వస్తారు - వారు అందరినీ దుఃఖం నుండి విముక్తులుగా చేసి తీసుకువెళ్తారు అని పాడుతారు కూడా. ఈ బ్రహ్మా ఎవరైతే ఉన్నారో - వారిలోకి పరమపిత పరమాత్మ ప్రవేశించారు. వీరు ఎంత అతి గొప్ప ఆసామిగా అయ్యారు. తండ్రి మమ్మల్ని తీసుకువెళ్ళేందుకు వచ్చారు అని పిల్లలైన మీరు ఇంతటి ఆత్మిక నషాలో ఉండాలి. నన్ను స్మృతి చేయండి అని అంటారు. ఎవరో అతి కష్టం మీద ఆ గౌరవంతో చూస్తారు. భగవంతుడికి ఎంత మహిమ ఉంది. వారే సర్వశక్తివంతుడు. వేరే ఎవరికీ ఇంతటి మహిమ లేదు. ఇంతటి గౌరవాన్ని పిల్లలైన మీరు ఉంచాలి. మీరు సంగఠనలో కూర్చున్నప్పుడు స్మృతి బాగుంటుంది, మళ్ళీ అటు-ఇటు వెళ్ళారంటే ఆ స్మృతి ఉండడం కష్టము. ఘడియ-ఘడియ తమను తాము దేహీ-అభిమానులుగా భావించండి, అప్పుడు తండ్రిని స్మృతి చేయగలరు. ఇటువంటి తండ్రితో చాలా గౌరవంతో నడుచుకోవాల్సి ఉంటుంది. కానీ బాబా సాధారణంగా ఉన్న కారణంగా ఆ గౌరవం ఉండడం లేదు. బాబా కాలుడికే కాలుడు అని అర్థం చేసుకుంటారు కూడా, ఈ శివబాబా, ఎవరినైతే మీరు బాప్ దాదా అని అంటారో, వారు

అందరినీ తమతో పాటు తీసుకువెళ్ళారు. బాబాకు ఉన్నతోన్నతమైన పాత్ర లభించి ఉంది, వారిని ప్రపంచమంతా స్మృతి చేస్తారు. ఆత్మ అంటే ఏమిటి అనేది ఇంకెవ్వరూ చెప్పలేరు. లింగము అని అంటారు. పూజ అయితే శివలింగానికి జరుగుతుంది. మనం కూడా జ్యోతిర్లింగము అని రాస్తాము. కానీ వాస్తవానికి ఇంత పెద్దగా ఉండరు. వీరు నక్షత్రం వలె ఉంటారు. వీరిలోనే మొత్తం పాత్రంతా నిండి ఉంది. ఇది కూడా ఎవరి బుద్ధిలోకి రాదు. ఎప్పుడైతే ఆత్మ కూడా నక్షత్రము, పరమాత్మ కూడా నక్షత్రము అని వింటారో, అప్పుడు - వారు ఎంత శక్తివంతమైనవారు, ఎవరైతే పూర్తి 84 జన్మలు తీసుకుంటారో వారిలో ప్రవేశిస్తారు, వారిలో కూర్చుని మీరు ఆత్మలు అని మొత్తం జ్ఞానాన్ని ఇస్తారు అని ఆశ్చర్యపోతారు. మీ 84 జన్మలు ఇప్పుడు పూర్తి అయ్యాయి. ఇప్పుడు నన్ను స్మృతి చేసినట్లయితే వికర్మలు వినాశం అవుతాయి.

ఆత్మ ఎంత చిన్న బిందువు అనేది ఇప్పుడు పిల్లలైన మీకు అర్థమవుతుంది. అందులో 84 జన్మల పాత్ర ఉంది, దానిని తమ సమయానికి ఏక్యురేట్ (ఖచ్చితం) గా రిపీట్ చేయాల్సిందే. కానీ శివబాబాది అందరికన్నా ఉన్నతోన్నతమైన పాత్ర, ఎలాగైతే డ్రామాలో రాజు-రాణికి ఉన్నతమైన పాత్ర లభిస్తుంది కదా. ఇది కూడా తయారై తయారుచేయబడిన డ్రామా, ఇది రిపీట్ అవుతూనే ఉంటుంది మరియు పిల్లలైన మీకు ఇది కూడా తెలుసు, ఉన్నతోన్నతమైన తండ్రికి ఉన్నతోన్నతమైన పాత్ర లభించి ఉంది. మీకు కూడా మొత్తం అనంతమైన డ్రామా బుద్ధిలో ఉంది. బాబా, పరమ ఆత్మ సాధారణ తనువులో ఎలా ప్రవేశిస్తారు. శాస్త్రాలలోనైతే అర్జునుడి రథాన్ని గుర్రపు బండిగా చేసేసారు. రథము యొక్క అర్థము ఎంత పెద్దది. ఇది వారి రథము. పరమపిత పరమాత్మ స్వయంగా అంటారు, నేను వీరిలోకి ప్రవేశించి మీకు అన్ని విషయాలను అర్థం చేయిస్తాను. ఈ జ్ఞానం యొక్క విషయాలు ఏ శాస్త్రాలు మొదలైనవాటిలో లేవు. శివబాబా బ్రహ్మ తనువులోకి ప్రవేశించారు. ఇది పూర్తిగా కొత్త విషయం అయిన కారణంగా ఎవరి బుద్ధిలోనూ కూర్చోదు. ఇప్పుడు తండ్రి అంటారు, పిల్లలూ, దేహీ-అభిమానులుగా అవ్వండి. ఇప్పుడు మిమ్మల్ని పరమపిత పరమాత్మ చదివిస్తున్నారు, వారినే స్మృతి చేయాలి, వారు ఈ తనువులో కూర్చున్నారు. వీరినైతే మీరు దాదా అని అనేవారు. ఈ బాప్ దాదా ఇరువురూ కంబైండ్ గా ఉన్నారు. మీరు బాప్ దాదా అని అంటూ పిలుస్తారు కదా. ముందు బాప్ (తండ్రి), తర్వాత దాదా. మళ్ళీ వీరు మీకు తల్లి కూడా. ఈ గుహ్యమైన విషయాలను అర్థం చేయిస్తారు. వీరు బ్రహ్మపుత్ర నది. వీరు సాగరం కాదు. అతి పెద్ద నది అని వీరిని అంటారు. తర్వాత సరస్వతి. మీరు జ్ఞానసాగరుడి నుండి వెలువడిన జ్ఞానగంగలు. వారు మళ్ళీ ఆ చిత్రాన్ని తయారుచేసారు. బ్రహ్మపుత్ర ఎక్కడి నుండి వెలువడింది, ఇది వారికేమి తెలుసు. మళ్ళీ సింధ్ సరస్వతి యొక్క పేరు కూడా ఉంది. శాస్త్రాలలో ఏదో ఒకటి ఎంతో కొంత ఉంది. ఆత్మనే పావనంగా, ఆత్మనే పతితంగా అవుతుంది. శరీరం గురించి అనడం జరగదు, ఆత్మ గురించి అంటారు. ఈ సమయంలో మళ్ళీ అందరూ పతితంగా ఉన్నారు. శరీరమైతే ఎవరిదీ పవిత్రంగా లేదు. అందరూ పాపాత్ములు, అందరికన్నా ఎక్కువ పుణ్యాత్ములుగా మీరు అవుతారు. అంతటినీ శివబాబాకు సమర్పణ చేస్తారు. ఒక్కొక్క వస్తువును సమర్పణ చేయించేవారు చాలామంది ఉంటారు. లోభాన్ని సమర్పణ చేయండి, ఫలానా వస్తువును విడిచిపెట్టండి. ఇక్కడ మీరు ఎప్పుడైతే బాబాకు చెందినవారిగా అయ్యారో, అప్పుడు అంతా తండ్రికి సమర్పణ చేస్తారు. బాబా మళ్ళీ ప్రతిఫలం ఇస్తారు. ఎవరు ఎంతగా శ్రీమతంపై నడుస్తారో, సమర్పణ చేస్తారో, వారికి అంతటి పదవి లభిస్తుంది. ముఖ్యమైనది శివబాబాను స్మృతి చేయడము. శివబాబా ఇక్కడకు చదివించేందుకు వస్తారు. రోజంతా అయితే వీరిలో కూర్చోరు. ఇది సెకండు యొక్క విషయము. మీరు స్మృతి చేయండి మరియు వచ్చేస్తారు. బాబా సదా ఇక్కడే ఉన్నారు అని మీకు అర్థమవుతూ ఉండవచ్చు కానీ స్వయం వీరే మర్చిపోతారు. ఈ సమయంలో తండ్రి స్వయంగా అంటారు, నేనైతే అందరినీ తీసుకువెళ్ళేందుకు వచ్చాను. వినాశనమైతే తప్పకుండా జరగనున్నదని వివేకం కూడా చెప్తుంది. ఇప్పుడైతే చాలామంది మనుష్యులు అయిపోయారు. వినాశనానికి చాలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇది కూడా మీకే తెలుసు. ఇకపోతే, వినాశనం జరుగుతుంది అని వేరేవారు అంటూ ఉండవచ్చు కానీ ఆ తర్వాత ఏమి జరుగుతుంది అనేది తెలియదు. బాబా వచ్చారని, రాజధాని స్థాపన అవుతూ ఉందని, మీలో కూడా నంబరువారుగా తెలుసు. మనము కూడా తండ్రితో పాటు సేవలో సహాయకులము. ముళ్ళను పుష్పాలుగా చేస్తున్నాము. భక్తి మార్గం వారికైతే తండ్రి గురించి తెలియనే తెలియదు. ఒకవేళ శాస్త్రాలు చదవడంతో పరమాత్ముడిని కలుసుకునే మార్గం లభిస్తుంది అని అంటే, మరి చేరుకోవాలి. కానీ తిరిగి ఎవరూ పరంధామానికి వెళ్ళనే వెళ్ళలేదు అని తండ్రి అంటారు. కొత్త ప్రపంచం మళ్ళీ సరికొత్తగా ఉత్పన్నమవుతుంది అని చాలామంది భావిస్తారు. ప్రపంచంలో అనేక మత-మతాంతరాలు ఉన్నాయి. ఇదంతా అసత్యము అని తండ్రి అంటారు. సత్యం మాట్లాడేవారు ఒక్క తండ్రి మాత్రమే. సత్ శ్రీ అకాల్ మూర్త్ అని అంటారు. ఆత్మలందరూ అకాల్ మూర్త్. కనుక సత్ శ్రీ అకాల్ ఒక్కరే. మిగిలినదంతా అసత్యము అనగా అబద్ధము. సత్యము అని జ్ఞానం యొక్క విషయాలను అనడం జరుగుతుంది. ఈశ్వరుని గురించి ఏ జ్ఞానాన్ని అయితే ఇస్తారో,

అదంతా అబద్ధము. గాడ్లీ నాలెడ్జ్ (ఈశ్వరీయ జ్ఞానము) ను ఒక్క ఈశ్వరుడే వచ్చి ఇస్తారు. ఈ డ్రామా పూర్తి అవుతుందని, ఇప్పుడు మనం తిరిగి వెళ్ళాలని పిల్లలైన మీరు గుర్తుంచుకోవాలి. ఎలాగైతే నాటకం చివరికి వచ్చినప్పుడు, ఇప్పుడు నాటకం పూర్తి అవుతుంది, మేమంతా ఇంటికి వెళ్తాము అని పాత్రధారులు భావిస్తారు. మనమందరము పాత్రధారులము కనుక ఇంకా కొద్ది సమయమే ఉంది అన్న జ్ఞానం గురించి మనకు కూడా తెలిసి ఉండాలి. బాబా వచ్చారు, ఆత్మలైన మనందరినీ తీసుకునే వెళ్తారు. కానీ ఎప్పుడు తీసుకువెళ్తారు అనేది చెప్పరు ఎందుకంటే డ్రామా కదా. అకస్మాత్తుగానే అంతా జరుగుతూ ఉంటుంది. ఎంత వీలైతే అంత ఇతరులకు కూడా ఈ వివరణ ఇవ్వాలి. ఇది రైట్ అని వారు అంతగా అర్థం చేసుకోరు - కానీ చెప్పేవారు తప్పకుండా అర్థం చేసుకుంటారు, అందుకే చెప్తారు కదా. పిల్లలైన మీరు అర్థం చేయించాలి - హద్దు తండ్రి నుండి జన్మ-జన్మాంతరాలుగా వారసత్వాన్ని తీసుకుంటూ వచ్చారు. ఇప్పుడు అనంతమైన తండ్రి నుండి వారసత్వం తీసుకోండి. ఎవరైతే కల్పక్రితం తీసుకుని ఉంటారో, బాణం వారికే తగులుతుంది. ఇప్పుడు మేము శాంతిధామానికి, ఇంటికి వెళ్ళాలి అని పిల్లలైన మీరు పదే-పదే స్మృతి చేయండి. గవర్నమెంటు సర్వెంట్ 8 గంటలు సేవ చేస్తారు, మీరు కూడా 8 గంటల వరకు ఈ స్మృతి యాత్రను పెంచాలి. చివర్లో మీరు 8 గంటలు ఈ సేవలో ఉంటే, అప్పుడే పూర్తి వారసత్వాన్ని తీసుకుంటారు. అందరూ అయితే చేయలేరు. ఎవరైనా తీవ్రంగా పురుషార్థం చేసినా కానీ మళ్ళీ అలసిపోతారు. ఇది చాలా భారీ గమ్యము.

తండ్రి ఆత్మలందరినీ తీసుకువెళ్ళాలి అని పిల్లలైన మీకు తెలుసు. అప్పుడప్పుడు ఈ బ్రహ్మకు కూడా ఆలోచన కలుగుతుంది, అంతే, ఇక ఇప్పుడైతే అందరినీ తిరిగి తీసుకువెళ్ళాలి అని. బాబా సంస్కారాలు వీరిలో నిండుతూ ఉంటాయి. వీరు కూడా పురుషార్థినే. ఇప్పుడు ఆట పూర్తి అవుతుంది. అందరూ తిరిగి వెళ్ళాలి. ఒకవేళ ఇది కూడా ఎవరైనా గుర్తు చేసుకున్నట్లయితే, దీనినే మన్మనాభవ అని అంటారు.

పిల్లలైన మీరు ఇప్పుడు సమ్ముఖంలో కూర్చుని ఉన్నారు. సమ్ముఖంలో విన్నట్లయితే ముద్రించబడినట్లు అవుతుంది. ఇప్పుడు తిరిగి వెళ్ళాలి అని పదే-పదే గుర్తు చేసుకుంటూ ఉండండి. ఇప్పుడు మీకు మరణించడం యొక్క భయం తొలగిపోతుంది. మరణించడానికి ఎప్పుడూ భయపడకూడదు. దేహీ-అభిమానులుగా అవ్వాలి. దేహీ-అభిమానులు సేవను బాగా చేయగలరు. జ్ఞానయుక్త ఆత్మలు కావాలి. ప్రదర్శినీలో ధ్యానంలోకి వెళ్ళేవారి సేవ కాదు, జ్ఞానులు కావాలి. జ్ఞానయుక్త ఆత్మలే ప్రియమనిపిస్తారు. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత, బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. కొత్త రాజధానిని తయారుచేసేందుకు తండ్రి సేవలో సహాయకులుగా అవ్వాలి. ముళ్ళను పుష్పాలుగా తయారుచేసే సేవ చేయాలి.

2. తక్కువలో తక్కువ 8 గంటలు స్మృతి యాత్రలో ఉండే అభ్యాసం చేయాలి. మృత్యువుకు భయపడకూడదు ఎందుకంటే ''ఇప్పుడు ఇంటికి వెళ్ళాలి'' అని బుద్ధిలో ఉంది.

వరదానము:- స్వయాన్ని విశేషమైన పాత్రధారిగా భావిస్తూ సాధారణతను సమాప్తం చేసే పరమ లేక శ్రేష్ఠ భవ

ఎలాగైతే తండ్రి పరమ ఆత్మనో, అలా విశేష పాత్రను అభినయించే పిల్లలు కూడా ప్రతి విషయంలోనూ పరమ అనగా శ్రేష్ఠమైనవారు. కేవలం నడుస్తూ-తిరుగుతూ, తింటూ-తాగుతూ విశేష పాత్రధారిని అని భావిస్తూ డ్రామా స్టేజిపై పాత్రను అభినయించండి. ప్రతి సమయము తమ కర్మలపై అనగా పాత్రపై అటెన్షన్ ఉండాలి. విశేష పాత్రధారులు ఎప్పుడూ నిర్లక్ష్యులుగా అవ్వలేరు. ఒకవేళ హీరో పాత్రధారి సాధారణ పాత్రను అభినయిస్తే అందరూ నవ్వుతారు, అందుకే ప్రతి అడుగు, ప్రతి సంకల్పము, ప్రతి సమయము విశేషంగా ఉండాలి, సాధారణంగా ఉండకూడదు.

స్లోగన్:- తమ వృత్తిని శక్తిశాలిగా చేసుకున్నట్లయితే సేవలో వృద్ధి స్వతహాగా జరుగుతుంది.

మాతేశ్వరీ గారి అమూల్యమైన మహావాక్యాలు -

"నిరంతర స్మృతి అనగా నిత్యం స్మృతి ఉండడము"

చూడండి, పరమాత్మ ఆజ్ఞ ఏమిటంటే, నన్ను నిరంతరం స్మృతి చేయండి, ఇప్పుడు నిరంతరం అనే పదం యొక్క రహస్యాన్ని అర్థం చేసుకోవాల్సి ఉంటుంది. నిరంతరం అని దేనినంటారు అంటే, దేనిలోనైతే ఏ అంతరము ఉండదో, నిత్యం యోగం ఉంటుందో, దేనిలోనైతే ఖండన ఏర్పడదో, దానిని ఎడతెగని యోగము అని కూడా అంటారు. ఇప్పుడు పరమాత్మ ప్రతిజ్ఞ చేస్తారు, ఒకవేళ నన్ను నిరంతరం స్మృతి చేసినట్లయితే, నేను మీరు చేసిన గత వికర్మలను భస్మం చేస్తాను. కనుక ఇది జ్ఞాన అగ్ని, ఇందులో వికర్మలు దగ్ధమవుతాయి. ఈ తండ్రి ధర్మరాజు కూడా, వారు శిక్షల ద్వారా వికర్మలను వినాశనం చేయించగలరు అన్నప్పుడు, మరి బాబా వద్ద ప్రేమతో కూడిన విధానం కూడా ఏదో ఒకటి ఉంటుంది. కావున ఎవరైతే ప్రాక్టికల్ గా వచ్చి వారికి పిల్లలుగా అయ్యారో, వారికి మళ్ళీ ఈ ఆజ్ఞను ఇస్తారు, ఓ పిల్లలూ, మన్మనాభవ, నిరంతరం నన్ను స్మృతి చేసినట్లయితే మీరు వికర్మాజీతులుగా అవుతారు, ధర్మరాజు యొక్క దండనల నుండి రక్షింపబడతారు. పరమాత్మ వద్ద వికర్మలు వినాశనం చేయించేందుకు రెండు విధానాలున్నాయి - ఒకటి, శిక్షల ద్వారా పవిత్రంగా చేయించే పద్ధతి, రెండవది, యోగం జోడించడంతో పవిత్రంగా అయ్యే పద్ధతి, వీటితో పాపాలు నశిస్తాయి మరియు జీవన్ముక్త పదవి ప్రాప్తిస్తుంది. దుఃఖం యొక్క ఆవాగమనం (రాకపోకల) నుండి విడుదలయ్యేందుకు పరమాత్మ యొక్క స్మృతి తప్ప ఇంకే ఉపాయము లేనే లేదు. అచ్చా - ఓం శాంతి.